క్లుప్తంగా

ఈద్ ఉల్ ఫితర్ 'ఈద్ మిలాఫ్'



మహమ్మద్ రియాజ్ పాషాను సన్మానిస్తున్న ఎల్సాని ప్రవీణ్, సుదర్శన్

సిరిసిల్ల: ఈద్–ఉల్–ఫితర్ సందర్భంగా 'ఈద్ మిలాఫ్' కార్యక్రమాన్ని టీఎన్‌జీవో జిల్లా కోశాధికారి మహమ్మద్ రియాజ్ పాషా నిర్వహించారు. ×ఈద్ మిలాఫ్×లో భాగంగా ఆత్మీయ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి గాజుల సుదర్శన్, అసోసియేట్ ప్రెసిడెంట్ మెట్టు శ్రీకాంత్, మైనారిటీ నాయకులు మహమ్మద్ అక్రమ్, సయ్యద్ సాబీర్, షేక్ ఇర్ఫాన్, మహమ్మద్ అహ్మద్ పాషా, సాజిద్ పాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ రియాజ్ పాషాను టీఎన్‌జీవో ప్రతినిధులు సత్కరించారు.

బెల్టుషాపులను మూసివేయించండి



వినతిపత్రం ఇస్తున్న నారాయణపూర్ గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట: తమ గ్రామంలో బెల్టుషాపులను మూసివేయించాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌కు చెందిన గౌడకులస్తులు ఎక్సైజ్ అధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదేళ్ల క్రితం అప్పటి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నట్లు తీర్మానించారని తెలిపారు. అయితే కొంతకాలంగా గ్రామంలో కొందరు దొంగచాటున మద్యం విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. మద్యం బాటిళ్లతో పలువురు కల్లుదుకాణంలోకి వచ్చి నానా రభస చేస్తున్నారని, అంతేకాకుండా గ్రామంలో అశాంతి నెలకొనే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చాలా కుటుంబాలు బెల్టుషాపుల ప్రభావంతో ఆర్థికంగా కుదేలయ్యాయని, ఇప్పుడు కూడా అవే పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రామంలో దొంగచాటున మద్యం విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గీతకార్మికులు బొలగం వీరాగౌడ్, బొలగం రాధాకృష్ణ, బొలగం గోవర్ధన్, బొలగం రాము తదితరులు ఉన్నారు.

మంత్రి వ్యాఖ్యలు సరికాదు

సిరిసిల్లటౌన్: సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలు సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. బుధవారం సిరిసిల్లలో మాట్లాడారు. సిరిసిల్లలో సన్నబియ్యం కార్యక్రమం ప్రారంభించిన మంత్రి హెచ్‌సీయూ కాగితాలను చూపించి వ్యాఖ్యలు చేశారని, వాస్తవానికి ఆయన ప్రజలకు చూపించాల్సింది సన్నబియ్యం పంపిణీ వివరాల కాగితాలన్నారు. కేంద్ర ఏటా రేషన్ బియ్యం కోసం రూ. 10వేల కోట్లు అందిస్తుంటే అందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా కేవలం రూ. 2వేల కోట్లే అన్నారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, నాయకులు రాంప్రసాద్, రావుల రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, నరేశ్, సదానందం, రాజు, శివప్రసాద్, రమేశ్‌చారి, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పర్యటన

కోనరావుపేట: మండలం మర్తనపేటలో బుధవారం కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు.గతంలో నిర్మించిన కంపోస్ట్‌షెడ్, మరుగుదొడ్లు, సామూహిక ఇంకుడుగుంతలను తదితరాలను పరిశీలించారు. డెప్యూటీ సెక్రెటరీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లక్ష్య సాధనకు కృషిచేయాలి

ముస్తాబాద్: విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలని ఎస్సై గణేశ్ అన్నారు. మండలకేంద్రంలో పదో తరగతి పరీక్షలు పూర్తయిన విద్యార్థులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. రాబోయే విద్యా సంవత్సరంలో తాము అనుకున్న కోర్సుల ఎంపిక, కళాశాలలను ఎంచుకోవడం ప్రధానమన్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా కేరీర్‌పై దృష్టిసారించాలన్నారు. ఎంఈవో రాజిరెడ్డి, హెచ్‌ఎం రవీందర్, శ్రీకాంత్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

క్రీడలతో స్నేహభావం పెంపు

కోనరావుపేట: మండలంలోని వెంకట్రావుపేటలో నిర్వహిస్తున్న వీసీసీ క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు మంతెన సంతోష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి నిర్దిష్టమైన లక్ష్యాన్ని సాధించాలన్నారు. నిర్వాహకులు కదిరే పర్శరాం, నరేశ్, బుట్టి ఇమానియేల్, పల్లి శ్రీనివాస్, బీఎస్పీమండల అధ్యక్షులు కుమ్మరి దేవదాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రవీందర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా



నెట్ క్రికెట్ ఆడుతున్న మహిళా డాక్టర్లు



ఇరు జట్లతో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రతాప రామకృష్ణ, వైద్యులు

- అలరించిన మహిళా వైద్యుల క్రికెట్ పోటీలు

వేములవాడ: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా జిల్లాకు చెందిన మహిళా డాక్టర్లకు వేములవాడలోని భీమేశ్వర గార్డెన్‌లోని నెట్ క్రికెట్ పోటీలు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. పోటీల్లో శక్తివారియర్స్ వేములవాడ, రుద్ర మరైడర్స్ సిరిసిల్ల జట్లు తలపడ్డాయి. శక్తి వా రి యర్స్ వేములవాడ జట్టు విజయం సాధించగా, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ చైర్మన్ శ్రీని వాస్, సెక్రటరీ అభినయ్,వైద్యులు, ప్రముఖులు అభినందించారు.

మహిళా వైద్యుల ఉత్సాహం

వైద్యసేవలతో పాటు క్రీడా చైతన్యానికి నిదర్శనంగా మహిళా వైద్యులు ఆటలో ప్రతిభ చూపుతూ విజయాన్ని ఆస్వాదించారు. మెడిసిన్ చదువుతున్న సమయంలో ఆ డుకున్న ఆటలను తిరిగి గుర్తు చేసుకున్నారు. స్టెతస్కోప్ పట్టుకున్న చేతులతో బ్యాట్ పట్టి సత్తాచాటారు.

మేము సైతం..



క్రీడలో ఓటమి, గెలుపు సహజం కానీ వైద్యం, క్రీడల్లో శ్రమించేవారు ఎప్పుడూ గెలిచినవారే. మైదానం మారినా, మనసు మారదు. సేవలో స్ఫూర్తి, ఆటలో పోరాటపటిమను ప్రదర్శించాం. మహిళా డాక్టర్లకు అవకాశం కల్పించిన నిర్వాహకులు శ్రీనివాస్, అభినయ్, నెట్‌కోర్టు అవకాశం కల్పించిన రామకృష్ణకు కృతజ్ఞతలు.

– పద్మలత, ఐఎంఏ జిల్లా మాజీ అధ్యక్షురాలు, వేములవాడ టీం కెప్టెన్

కొత్త అనుభూతినిచ్చింది



మహిళా డాక్టర్లం ఇలా పోటీ పడడం సంతోషం కల్గించింది. సమయం కేటాయించి, నేర్చుకుని ఆడటం కొత్త అనుభూతినిచ్చింది. కొత్త పరిచయాలు పెరిగి ఉల్లాసంగా ఆడుతుంటే గెలుపోటములు ఏమో కానీ ఆ సంతోషాన్ని మాటల్లో వర్ణించలేము. వ్యాయామంతో పాటు మానసికంగా ఎంతో సంతృప్తి కలిగించింది.

– డాక్టర్ దీప్తి, వేములవాడ



గంభీరావుపేటలోని కేజీ టు పీజీ ప్రాంగణం వద్ద విద్యార్థుల సందడి



ముస్తాబాద్ : పరీక్షా కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థినులు

ముగిసిన 'పది' పరీక్షలు

గంభీరావుపేట/ముస్తాబాద్: పదో తరగతి పరీక్షలు బుధవారం ముగిశాయి. విద్యార్థులు మళ్లీ ఎన్నాళ్లకు కలుస్తామోనంటూ ఒకరికొకరు బై చెప్పుకున్నారు. పరీక్షా కేంద్రాల నుంచి బయటకు ఉత్సాహంగా వచ్చి తోటి మిత్రులతో సరదాగా మాట్లాడుకున్నారు. భవిష్యత్ చదువుల కోసం చర్చించుకుంటూ ఇంటి దారి పట్టారు.

పాలకవర్గంపై తప్పుడు ప్రచారం వద్దు

సిరిసిల్లటౌన్: వస్త్ర పరిశ్రమకు చెందిన ఎస్ఎస్ఐ యూనిట్లు యజమానులు సెస్ సంస్థను, పాలకవర్గాన్ని బదనాం చేయొద్దని సంస్థ చైర్మన్ చిక్కాల రామారావు కోరారు. బుధవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సెస్ బైలాకు వ్యతిరేకంగా పాలకవర్గం, అధికారులు ప్రవర్తించలేదన్నారు. విద్యుత్ బకాయిలున్న వారు విధిగా చెల్లించాలని కోరారు. రాజకీయ కక్షలకు దిగుతున్నారని సంస్థ పాలకవర్గం, అధికారులపై ఆరోపణలు చేయొద్దని కోరారు. సంస్థకు రూ. 162కోట్ల బకాయిలున్నా ఎవరిపై ఒత్తిడి చేయకుండా కోర్టు ఆర్డర్‌ను పాటిస్తున్నామన్నారు. పాలకవర్గంపై తప్పుడు ప్రచారం చేయొద్దని సూచించారు. సెస్ మేనేజింగ్ డైరెక్టర్ విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల/సిరిసిల్లకల్చరల్: ప్రభుత్వం ఏటా వేసవిలో నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాల నిర్వహణ కోసం ఆసక్తి గల వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి అజ్మీర రాందాస్ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 1 నుంచి నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పది ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 14 ఏళ్ల లోపు బాలబాలికలకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో ప్రారంభించే శిక్షణ శిబిరాల నిర్వహణకు ఉత్సాహవంతులైన సీనియర్ క్రీడాకారులు, జాతీయ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. నిర్వాహకులకు గౌరవ వేతనంతో పాటు సంబంధిత క్రీడా సామగ్రి అందజేస్తామన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 11 లోపు క్రీడల శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, మరిన్ని వివరాలకు 94402 39783, 75692 07411 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మైనార్టీ యువతకు..

సిరిసిల్లకల్చరల్: నిరుద్యోగ మైనార్టీ యువత రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి ప్రకటనలో కోరారు. ఈ నెల 14లోపు అర్హులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను నమోదు చేయాలన్నారు. దరఖాస్తుతో పాటు అవసరమైన పత్రాల జిరాక్స్ ప్రతుల సెట్‌ను ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో అందజేయాలన్నారు. సందేహాల నివృత్తికి 99499 10328 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నామినేషన్లు షురూ

వేములవాడ: వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 9న జరగనున్నాయి. ఈమేరకు బుధవారం నామినేషన్ల పర్వం మొదలైంది. అధ్యక్షుడి స్థానానికి గడ్డం సత్యనారాయణరెడ్డి, గుండా రవి, ఉపాధ్యక్షుడి స్థానానికి జె.అంజయ్య, కె.జనార్దన్, ప్రధాన కార్యదర్శికి జీ. సత్యనారాయణరెడ్డి, ఆర్.రాజ్‌కుమార్, ఎ.రజనీకాంత్, రాజూరి రమేశ్, సహాయ కార్యదర్శికి కె.నర్సింగారావు, కోశాధికారికి గుంటి శంకర్, లైబ్రరీ సెక్రటరికి పి.శంకరయ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీకి గుజ్జ మనోహర్, లేడీ రిప్రజెంటేటివ్‌కు జె.పద్మ, ఎం.సుజాత, సీనియర్ ఈసీ మెంబర్‌కు కె.శ్రీనివాస్, పి.నాగరాజు, ఎస్.నవీన్, జూనియర్ ఈసీ మెంబర్‌కు బి.సరిత, జె.మహేశ్ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి కె.గోపికృష్ణ తెలిపారు.

పాదయాత్ర ప్రారంభం



తంగళ్లపల్లిలో పాదయాత్ర ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లిలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా నాయకుడు చిలుక రమేశ్ ఆధ్వర్యంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ పాదయాత్రను ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. సాయంత్రం గండిలచ్చపేట, వేణుగోపాలపూర్ గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల నర్సింగం గౌడ్, చుక్క రాజశేఖర్, గడ్డం మధుకర్ (చోటు), పొన్నాల పరుశరాములు, గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసై మత్తులో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడుతున్నారన్నారు. కళాశాల కో ఆర్డినేటర్ కరుణ, ప్రసాద్, శ్రీధర్‌రావు, నర్సయ్య, తిరుపతి, తదితరులున్నారు.

పుస్తక పఠనంపై అవగాహన

వేములవాడఅర్బన్: పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పఠనంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని తల్లిదండ్రులు బాధ్యతగా స్వీకరించి పిల్లలతో చిన్నప్పటి నుండే చదివించాలన్నారు. పుస్తకాలపై పిల్లలను అభిరుచిని పెంచి వారి మానసిక వికాసానికి తోడ్పాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

- **పోలీసుల అదుపులో బీజేపీమహిళా నాయకురాళ్లు**

ఎల్లారెడ్డిపేట: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం విక్రయించవద్దని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మండలానికి చెందిన బీజేపీ మహిళా నాయకురాళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని రామ్‌గోపాల్ పేట పోలీసులు మండలానికి చెందిన బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణతోపాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

- **కలెక్టర్‌కు ఫిర్యాదు**

కోనరావుపేట: సరైన అనుమతులు, అర్హత లేని, అద్దె డాక్టర్లతో ఆస్పత్రులను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు ఆసుపత్రులను మూసివేయించాలని కోరుతూ టీపీసీసీ లీగల్ విభాగం కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు.

- **శ్రీవాణి స్కూల్ యజమాన్యంపై కేసు**

ముస్తాబాద్: మండలకేంద్రంలోని శ్రీవాణి స్కూల్ యజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిందం గణేశ్ తెలిపారు. కామారెడ్డి–సిద్దిపేట ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారన్నారు. ఓవైపు మెయిన్‌రోడ్డును మూసివేయడంతో ప్రమాదాలు జరిగాయన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా రహదారిని మూసివేయడంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారన్నారు. దీంతో స్కూల్ యజమాన్యంపై, డీజేసౌండ్ నిర్వాహకులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

- **ఎంపీపీ కార్యాలయం ఎదుట ఆందోళన**

చందుర్తి: మండలపరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం ఆందోళన చేపట్టారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయంటూ ఈనెల 19నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతున్నట్లు అధికారులకు సమ్మె నోటీస్ అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు నరేశ్, ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, కోశాధికారి చరణ్, లక్కెబాబు తదితరులున్నారు.

- **అంతర్జాతీయ ఆటిజం దినోత్సవం**

వేములవాడరూరల్: వేములవాడ మండల పరిషత్ కార్యాలయాల సముదాయంలోని భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ ఆటిజం దినోత్సవం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ భవిత కేంద్రం సౌకర్యాలను క్రమం తప్పకుండా వినియోగించుకోవడం ద్వారా పిల్లల్లో వైకల్యాన్ని తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం పరికరాలను పిల్లలకు అందజేశారు. ఐఈఆర్‌పీ కత్తి జయలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ యూత్ కార్యవర్గం ఎన్నిక



ఇల్లంతకుంట: మండలంలోని జవారిపేట ముదిరాజ్ యువజన సంఘం కార్యవర్గాన్ని సభ్యులు బుధవారం సమావేశమై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన సంఘం అధ్యక్షుడిగా గంగాధర వరుణ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా జెట్టి ఆదర్శ్ కుమార్, కోశాధికారిగా జెట్టి క్రాంతి కిరణ్‌లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను సంఘ సభ్యులు సత్కరించారు.

గోశాలకు వరిగడ్డి అందజేత

వేములవాడఅర్బన్: వేములవాడ రాజన్న తిప్పాపూర్ గోశాలలోని కోడెలకు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం మైలారం గ్రామానికి చెందిన వంచ రవీందర్ రెడ్డి వరిగడ్డిని వితరణగా అందించారు. ఐదు ట్రాక్టర్ల వరిగడ్డిని ఆలయ అధికారులకు బుధవారం అందించారు.

తహసీల్దార్‌కు వినతి

రుద్రంగి: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేయాలని మండల తహసీల్దార్ శ్రీలతకు కురుమ సంఘం సభ్యులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. కురుమ, గొల్లకులాలు వేరువేరని గుర్తించాలన్నారు. ప్రభుత్వం కులవర్గీకరణ ద్వారా కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కురుమసంఘం అధ్యక్షుడు దర్శనపు లింగయ్య, ఉపాధ్యక్షుడు బైరి గంగ మల్లయ్య, కార్యదర్శి దర్శనపు గంగ మల్లయ్య, సహాయ కార్యదర్శి భూమయ్య, కోశాధికారి రాజయ్య, డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే నవసమాజ నిర్మాతలు

వీర్నపల్లి: విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఉపాధ్యాయులేనని మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ అన్నారు. బుధవారం గర్జనపల్లి ఉన్నత పా శాలలో తెలుగు ఉపాధ్యాయురాలు ఉమారాణి ఉద్యోగ విరమణ పొందగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాకేశ్‌గౌడ్ మాట్లాడారు. ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు వెంగల శ్రీనివాస్, గజన్, కావేరి, ఉపాధ్యాయులు ప్రేమ్‌సాగర్, బలరాం నాయక్, మంజుల, శ్రీనివాస్, కవిత, రవి విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం



ఎల్లారెడ్డిపేట : సన్నబియ్యం పంపిణీ చేస్తున్న అధికారులు



కోనరావుపేట: కనగర్తిలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: పేదల ఆకలి తీర్చేందుకే ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని డీఎస్‌వో వసంతలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. ఇన్నాళ్లు ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డుబియ్యాన్ని కొందరు తినలేకపోయారని, దీంతో బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించారన్నారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాడి రామ్‌రెడ్డి, డైరెక్టర్ గంట చిన్నలక్ష్మి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు చెన్నిబాబు, వంగ గిరిధర్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీపాల్‌రెడ్డి, రాములు, గోపాల్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. బండలింగంపల్లి, రాజన్నపేట గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు. నాయకులు రమేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: పేద ప్రజల కడుపు నింపేందుకే సీఎం రేవంత్‌రెడ్డి సన్న బియ్యం అందజేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్, గూడెం, పోతుగల్ గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు.ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, కాంగ్రెస్ నాయకులు కొండం రాజిరెడ్డి, గజ్జెల రాజు, ధర్మేందర్, బాల్‌రెడ్డి, రాజు, బిక్షపతి, కిషన్, డీలర్లు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని ధర్మారం, కనగర్తి, కోనరావుపేట తదితర గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండలంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ పంపిణీని ప్రారంభించారు. తహసీల్దార్ మారుతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, ఏఎంసీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండలంలోని దేగావత్‌తండా, బడితండా గ్రామాల పరిధిలోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ... ఇచ్చిన హామీప్రకారం పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము జలపతి, నాయకులు గంగ నర్సయ్య, మోహన్, వంశీ పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల రేషన్‌షాపులో సన్నబియ్యం పథకాన్ని తహసీల్దార్ ముక్తార్ పాషా, ఏఎంసీ చైర్మన్ రాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రారంభించారు

ఇల్లంతకుంట: పెద్దలింగాపూర్‌లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. పసుల వెంకటి, ఏఎంసీ డైరెక్టర్ కేతిరెడ్డి వెంకటరెడ్డి, కరుణాకర్ రెడ్డి, డెయిరీ చైర్మన్ పయ్యావుల కనకయ్య, మాతిరెడ్డి రవీందర్ రెడ్డి, తదితరులున్నారు. ముస్కానిపేట, గాలిపెల్లి, దాచారం, అనంతారం, జంగారెడ్డి పల్లె, తదితర గ్రామాల్లో ఆయా గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. నర్సక్కపేటలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బీసీల పోరుగర్జనలో జిల్లా నేతలు



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పర్శ హన్మాండ్లు

సిరిసిల్ల: రాష్ట్ర ప్రభుత్వం బీసీ జనగణన చేపట్టి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలుకు శాసన సభ తీర్మానం చేసిన నేపథ్యంలో కేంద్రం తక్షణమే ఆమోదించాలని కోరుతూ ఢిల్లీలో బుధవారం నిర్వహించిన బీసీల పోరుగర్జనలో జిల్లా నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ, కేంద్రం వెంటనే ఉభయ సభల్లో బీసీ బిల్లును ఆమోదించాలని, రాజ్యాంగంలోని తొ మ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. ఢిల్లీ వెళ్లిన వారిలో నాయకులు వీరవేణి మల్లేశ్‌యాదవ్, తడుక కమలాకర్, ప్రసాద్, తిరుపతి, శ్రీకాంత్, సబ్బని వేణు, కుసుమ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

తెరుచుకున్న బార్..

- కోర్టు ఆదేశాలతో ఓపెన్ చేసిన మున్సిపల్ కమిషనర్



చిత్ర బార్ సీల్ తొలగిస్తున్న మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని చిత్రబార్ సీజ్‌పై ఉత్కంఠకు హైకోర్టు తెరదించింది. బార్‌ను సీజ్ చేయడంపై బుధవారం ఆగ్రహం వ్యక్తంచేసింది. తక్షణమే బార్‌ను ఓపెన్ చేయాలన్న ఆదేశాలను మున్సిపల్ కమిషనర్ ఎస్. సమ్మయ్య పాటించారు. సాయంత్రం సిబ్బందితో వచ్చి బార్ సీజ్‌ను తొలగించగా యాజమాన్యం యథావిధిగా బార్ కార్యకలాపాలను ప్రారంభించారు. ఈసందర్భంగా బార్ యాజమాన్యం జిందం చక్రపాణి మాట్లాడుతూ..జనవరి 29న ట్రేడ్‌లైసెన్స్ చెల్లించలేదన్న నెపంతో అధికారులు రాజకీయ కక్షతో తమ బార్‌ను సీజ్ చేశారన్నారు. లైసెన్స్ ఫీజును పెనాల్టీతో కట్టే అవకాశం ఉన్నా కూడా అకారణంగా బార్‌లో కస్టమర్లను బయటకు పంపించి సీజ్ చేశారని తెలిపారు. తాము హైకోర్టును ఆశ్రయించగా..గతంలోనే బార్ సీజ్‌ను తొలగించాలని ఆదేశించిందన్నారు. ఈ విషయంలో అధికార యంత్రాంగం రాజకీయ కక్ష ప్రదర్శించగా కోర్టు జోక్యం చేసుకుని తక్షణమే బార్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిందన్నారు. అయినా కూడా బార్‌ను ఓపెన్‌చేయకపోవడంతో బుధవారం మున్సిపల్ కమిషనర్‌పై కోర్టు మందలించిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు బుధవారం బార్ సీజ్‌ను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తొలగించినట్లు వెల్లడించారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు



హోమంలో పాల్గొన్న భక్తులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అంకురారోహణం, ధ్వజారోహణం, దేవతాహ్వానం, బలిహరణం పూజ లు చేశారు. గురువారం ఎదురుకోలు, శుక్రవారం శ్రీరుక్మిణిసమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సర్వాయి పాపన్నకు నివాళి



సిరిసిల్ల టౌన్: పాపన్న విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న గోపా, గౌడ సంఘం సభ్యులు

సిరిసిల్లటౌన్/బోయినపల్లి/ఎల్లారెడ్డిపేట: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నెరవేర్చాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సర్దార్ సర్వాయ్ పాపన్న విగ్రహం వద్ద గౌడ ఆఫీషయల్స్ అండ్ ప్రొఫెషనల్స్, గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు.బోయినపల్లి, ఎల్లారెడ్డిపేట మండలకేంద్రాల్లో పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు.

6న సీతారాముల కల్యాణం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని సత్సంగ సదనంలో ఈనెల 6న శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు సత్సంగ సదనం అధ్యక్షుడు బ్రహ్మాచారి లక్ష్మారెడ్డి తెలిపారు. స్థానిక సత్సంగ సదనంలో ఆహ్వానపత్రికను బుధవారం ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. బండారి బాల్‌రెడ్డి, నాగేంద్రం, సత్సంగ సదనం నిర్వాహకులు పాల్గొన్నారు.

సన్మానం

వీర్నపల్లి: బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా రెడ్డబోయిన గోపిని బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తౌటు అజయ్, బోయిని రవి, తౌటు పెద్దులు, పార్టీ మండల అధ్యక్షుడు ల కు పతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.